## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# ధరణి పోతే దళారులే..

- పట్వారీ వ్యవస్థను తెచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర
- వాళ్లొస్తే పటేల్ వద్ద చేతులు కట్టుకోవాల్సిందే..
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామంటున్న రైతులు
- ధరణి పోర్టల్‌కు జేజేలు కొడుతున్న కర్షకలోకం

### దళారులు మళ్లీ పుట్టుకొస్తరు..



సీఎం కేసీఆర్ ధరణి తీసుకొచ్చి రైతులకు మేలు చేసిండు. గతంలో భూము లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే 16కి.మీ.ల దూరంలో ఉన్న గద్వాలకు వెళ్లే వాళ్లం. దీంతో ఖర్చులు బాగా అయ్యేవి. ప్రస్తుతం మండలకేంద్రంలోని రెవె న్యూ కార్యాలయంలోనే భూములు రిజిస్ట్రేషన్ చేస్తున్నరు. దీని వల్ల ఖర్చులు చాలా తగ్గినయ్. అట్లే దళారీల బెడద కూడా తగ్గింది. అయితే ఈ ధరణిని కాంగ్రె స్ పార్టీ వాళ్లు తీసేస్తాం అంటున్నరు. అట్లా చేస్తే మళ్లీ మొదటి పద్ధతికి వెళ్లాల్సి వస్తుంది. దీంతో దళారీలు మళ్లీ పుట్టుకొస్తారు. రైతులు నాశనం కాక తప్పదు. కాంగ్రెసోళ్లు చెప్పేవన్నీ అబద్ధాలు. వాటిని ఎవరూ నమ్మొద్దు. ఎల్లప్పుడూ మా మేలు కోరే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుంది.

**- గంగన్న, రైతు, మల్దకల్**

### ధరణి తీసేస్తే రైతులు ఆగమే..



కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని తీసేసి దళారుల రాజ్యం తీసుకొచ్చి దోపిడీ చేయాలని ప్రయత్నిస్తోంది. ధరణిని తీసేస్తే రైతులు ఆగమైతరు. ఇది వచ్చాకే మా భూములు ఇతరుల పేర బదలాయింపు చేయకుండా భద్రత వచ్చింది. గతంలో పటేల్, పట్వారీ వ్యవస్థతో కూడిన రెవెన్యూ విధానం ఉండడం వల్ల రైతులు అనేక కష్టాలు పడ్డారు. వారికి తెలియకుండానే రికార్డుల్లో పేరు మార్పిడి చేసే వారు. దీంతో రైతు తన పేర మార్పు చేసుకోవడానికి పటేల్, పట్వారీ, తాసీల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పని అయ్యేది కాదు. రెవెన్యూ వ్యవస్థ ఉన్న సమయంలో బలం ఉన్నోనిదే రాజ్యం. రైతు తన చేతకాక పొలాన్ని కౌలుకు వేస్తాడు. అప్పుడు రికార్డులో కౌలుదారు పేరు ఎట్లా నమోదు చేస్తవు. అలా చేస్తే భూమిపై అసలు రైతు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంది. ధరణి రద్దు చేస్తామని చెప్పే కాంగ్రెస్ నాయకులకు ఇది తెలుసా. అనుభవదారు కాలం పెడితే రైతులు ఎవరికీ తమ పొలాన్ని కౌలుకు ఇచ్చే పరిస్థితి ఉండదు. రెవెన్యూ రికార్డుల్లో కౌలుదారు, అనుభవదారు కాలం మళ్లీ పెడతామని కాంగ్రెస్ అంటుంది. అసలు వారు మతి ఉండే మాట్లాడుతున్నారా. పాతకాలం చట్టాలను పట్టుకొని ఆ పార్టీ వేలాడుతుంది. ధరణి వచ్చిన తర్వాత రైతుల భూములకు భద్రత ఏర్పడింది. మళ్లీ పాతవిధానం తెస్తే రైతుల మధ్య గొడవలు జరగడంతోపాటు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తది. కాంగ్రెస్ నాయకులు సోయి తప్పి మాట్లాడుతున్నారు.

**- భాస్కర్‌రెడ్డి, గుర్రంగడ్డ, గద్వాల మండలం**

### గతంలో పట్వారీల అజమాయిషీ ఉండేది..



ధరణి పోర్టల్‌లో భూముల రిజిస్ట్రేషన్లు సుల భంగా అవుతున్నాయి. గ తంలో మేం అలంపూర్ పట్ట ణానికి వెళ్లి భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వచ్చేది. అయితే కొన్నవారు ఒకరోజు ముందుగా వెళ్లి రిజిస్టర్ డ్యాక్‌మెంట్లు, అలా గే చాలాన్‌లకు డబ్బులు కట్టి రాయించి పెట్టేది. మరు సటిరోజు సాక్ష్యులను వెంట బెట్టుకొని వెళ్తే ఏ సాయం కాలానికో రిజిస్ట్రేషన్ పూర్త య్యేది కాదు. దీంతో వ్యవసాయ పనులు చేసుకు నేవాళ్లు పనులు విడిచిపెట్టి రెండ్రోజులు వృథా అయ్యేది. ఈ పనులు కూడా గ్రామాల్లో కొంతమంది పైరవీకార్లు, మాజీ పట్వారీల అజమాయిషిలో జరిగేవి. ఇవి చేయడం వల్ల వారు దస్తావేజు లేఖరితో కమీషన్లు తీసుకోవడం, అలాగే భూములు కొన్న వారితో సొంతపనులను చేయించు కునేవారు. రిజిస్ట్రేషన్ తదనంతరం వచ్చిన డాక్యుమెంట్లతో తాసీల్దార్ కార్యాలయంలో రికార్డుల మార్పునకు ముడుపులు ముట్టజెప్పడం జరిగేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తీసుకొచ్చి ధరణి పోర్టల్ ప్రవేశపెట్టడంతో రైతులకు వరంలా మారింది. ఇప్పుడు స్థానికంగా తాసీల్దార్ కార్యాలయాల్లోనే స్లాట్ బుక్ కాగానే ఇచ్చిన టైంకి వెళ్తే రిజిస్ట్రేషన్ సులభంగా, వేగంగా అయిపోతుంది. ఆ వెంటనే ప్రొసీడింగ్ నెలలో నేరుగా ఇంటికే పాస్‌పుస్తకం వస్తుండంతో భూములు అమ్మడం, కొనుగోలు చేయడం చాలా సులభమైంది.

**- వేణునాయుడు, వల్లూర్, ఎర్రవల్లి మండలం**

### పహాణీలొస్తే పరేషానే..



తెలంగాణ ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సంస్కరణల్లో ధరణి అద్భుతంగా ఉంది. గతంలో ఉన్న వీఆర్వో వ్యవస్థను తీసేయడం బాగుంది. ఎవరైనా భూ ఆక్రమణ చేయాలంటే రెవెన్యూ అధికారులుకు డబ్బులిస్తే యజమానులకు తెలియకుండా భూ బదలాయింపు లు చేసేవారు. ఇలా జరిగితే నిత్యం రైతుల మధ్య ఘర్షణలు జరిగేవి. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు. ధరణి రాకతో దరిద్రం వీడి రైతుల భూములకు భద్రత ఏర్పడింది. అధికారం కోసం కాంగ్రెసోళ్లు సోయి లేకుండా మాట్లాడు తున్నరు. వారు ప్రతిసారి ధరణిని రద్దు చేసి భూమాత పోర్టల్‌ను ఏర్పాటు చేస్తామన డం విడ్డు రంగా ఉంది. భూ మి కొనుగోలు చే సి నా, విక్రయించి నా పట్టాదారు ఉంటేనే క్రయ విక్రయాలు జరుగుతాయి. మర లా వీఆర్వో వ్యవస్థను తీసుకొస్తే రైతులు ఆగం కావాల్సిందే. పహాణీలతో పరేషానే మిగులుతుంది. ఇంత మంచి ధరణి పోర్టల్‌ను కాంగ్రెసోళ్లు రద్దు చేస్తామనడం విడ్డురంగా ఉంది.

**- నర్సింహులు, రైతు, చండూరు**

### ధరణితో నకిలీకి అడ్డుకట్ట



సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తేవడంతో నకిలీ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట పడింది. మా భూములను దర్జాగా సాగు చేసుకుంటూ పంటలు పండించుకుంటూ జీవిస్తు న్నాం. గతంలో భూముల రిజిస్ట్రేషన్ చేసకోవాలంటే దళారుల అవసరం ఉండేది. వారు అడిగినంత పైసలిస్తేనే పనులయ్యేవి. నాకున్న భూమిలో కొంత నా భార్య పేరున తాసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించాను. ఆఫీస్ నుంచి బయటకు రాగానే నాకున్న భూమిలో నా ఖాతా నుంచి భార్యపేరున ఉన్న ఖాతా నెంబర్‌కు మార్చబడి నా మొబైల్‌కు మెసేజ్ వచ్చింది. సాయంత్రం కంతా నాచేతికి పట్టాదారు పాసుపుస్తకం అందింది. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి మా పాలిట వరం. కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తాననడం పనికిమాలిన చర్య. ధరణి రద్దయితే గతంలో మాదిరిగానే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అవినీతి, అక్రమాలు, లంచగొండి తనం పెరిగి రైతులు కాలికి చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తుంది.

**-ఈశ్వరన్న, రైతు, సంకాపురం, అయిజ మండలం**

### రైతుల నడ్డి విరిచేందుకే..



సమైక్య పాలనలో పాత రెవెన్యూ చట్టాలను గుప్పెట్లో పెట్టుకుని ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు ముప్పుతిప్పలు పెట్టారు. భూసమస్యలపై వీఆర్ఏలను కలిస్తే వేల రూపాయలు లంచాలు తీసుకుని పని చేయకుండా రైతులను ఇబ్బంది పెట్టేవారు. సీఎం కేసీఆర్ 2017లో తెచ్చిన ధరణి పోర్టల్‌తో ఎంతోమందికి మేలు జరిగింది. ధరణి పోర్టల్‌ను తీసేస్తే మేమంతా మళ్లీ దోపిడీకి గురవుతాం. కాంగ్రెస్ నాయకులకు మేం బాగుపడటం ఇష్టం లేదు. మమ్మల్ని దోచుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి దారులు కావాలి. అందుకే ధరణి పోర్టల్ తీసేస్తమని చెబుతున్నరు. కొత్త పోర్టల్ వస్తే రైతులు తాసీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిందే. పటేల్, పట్వారీ వ్యవస్థతో భూములు తారుమారయ్యే ప్రమాదం ఉంది. లంచాలివ్వకపోతే అధికారులు పని చేసే పరిస్థితి ఉండదు. రైతులు చిన్న పహాణీ నకలు కావాలన్నా రెవెన్యూ ఆఫీసుల చుట్టూ నెలల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సి వస్తది. గతంలో ఒకరి పేరు మీద ఉన్న భూమి మరొకరి పేరుపై రాసేవారు. రైతుల నడ్డివిరిచేందుకే ధరణిని తీసేస్తమంటున్నరు. అలాంటి దుర్మార్గాలు జరగొద్దని సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చి రైతు భూమికి భద్రత కల్పించారు. కాంగ్రెస్ కపట నాటకాలను రైతులు నమ్మేస్థితిలో లేరు.

**-అంజి, రైతు, అయిజ, జోగులాంబ గద్వాల**

### కంబళ్లు కప్పుకొని కాల్వగట్టున పండుకునేటోళ్లం..



కరెంటొస్తే పొలానికి నీళ్లు కట్టాలని రాత్రిళ్లు పొలాల గట్లపైన, కాల్వ గట్టున చలికి కంబళ్లు కప్పుకొని పడి గాపులు కాసేటోళ్లం. ఎంతోమంది రైతులు విషపురుగుల కాటుకు గురై చనిపోయింద్రు. కొత్తగా పెండ్లయినోళ్లు కూడా శానామందికి పొలాల కాడే తెల్లారేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నాణ్యమైన 24 గంటల కరెంటు ఇవ్వడం వల్ల ఇప్పుడు ఆ సమస్య లేదు. ముఖ్యంగా తుమ్మిళ్ల లిఫ్ట్ ఏర్పాటు చేయడం వల్ల సాగునీటికి ఇబ్బందులు తప్పినయ్. త్వరలో రిజర్వాయర్లను పూర్తి చేయిస్తానని సీఎం కేసీఆర్ మాట ఇచ్చారు. అది పూర్తయితే అలంపూర్ తాలూకాలో ఒక్క పొలం కూడా ఎండిపోదు. రైతు కుటుంబాలు ఆయన పాలనలో సుభిక్షంగా ఉన్నాయి.

**- రాముడు , బుడమొర్సు**